# State Visit of the President of India to the Republic of Turkmenistan and Kingdom of the Netherlands (April 1-7, 2022)

March 22, 2022

---

# రిపబ్లిక్ ఆఫ్ తుర్కుమెనిస్థాన్ మరియు కింగ్డమ్ ఆఫ్ నెదర్లాండ్స్‌కు భారత రాష్ట్రపతి అధికారిక పర్యటన (ఏప్రిల్ 1-7, 2022)

మార్చి 22, 2022

తుర్కుమెనిస్థాన్ అధ్యక్షుని ఆహ్వానం మేరకు, గౌరవనీయ భారత రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ 2022 ఏప్రిల్ 1-4 తేదీల్లో తుర్కుమెనిస్థాన్‌లో అధికారిక పర్యటన జరపనున్నారు. స్వతంత్ర తుర్కుమెనిస్థాన్‌కు ఒక భారత రాష్ట్రపతి జరుపుతున్న మొట్టమొదటి పర్యటన ఇది. తుర్కుమెనిస్థాన్ నూతన అధ్యక్షుని ప్రమాణ స్వీకారం తర్వాత ఈ పర్యటన జరుగుతుండటం కూడా గమనార్హం.

ఈ పర్యటన సందర్భంగా భారత రాష్ట్రపతి, తుర్కుమెనిస్థాన్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ సెర్దార్ బెర్డిముహమెడోవ్‌తో భేటీ అవుతారు, అలాగే 2022 జనవరిలో జరిగిన భారత్-మధ్య ఆసియా సదస్సు ఫలితాల అమలుతో సహా ద్వైపాక్షిక మరియు ప్రాంతీయ సహకారానికి సంబంధించిన వివిధ అంశాలను చర్చిస్తారు. ఈ పర్యటన సమయంలో కొన్ని ఒప్పందాలు / ఎంఓయూలు కూడా కుదిరే అవకాశం ఉంది.

తుర్కుమెనిస్థాన్ పర్యటన అనంతరం, భారత రాష్ట్రపతి 2022 ఏప్రిల్ 4-7 తేదీల్లో కింగ్డమ్ ఆఫ్ నెదర్లాండ్స్‌లో అధికారిక పర్యటన జరుపుతారు. గౌరవనీయ కింగ్ విలియం అలెగ్జాండర్ మరియు గౌరవనీయ క్వీన్ మ్యాక్సిమా ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన చేపడుతున్నారు. నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా, రాష్ట్రపతి నెదర్లాండ్స్ రాజ కుటుంబీకులు అలాగే ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ మార్క్ రుటేతో చర్చలు జరుపుతారు.

భారత్ మరియు నెదర్లాండ్స్ తమ మధ్య దౌత్య సంబంధాల ఏర్పాటుకు సంబంధించి 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో 2022లో రాబోయే పర్యటన కీలకంగా నిలవనుంది. 2021లో ఇరు దేశాల ప్రధాన మంత్రుల మధ్య జరిగిన వర్చువల్ సదస్సు సందర్భంగా, అత్యంత ముఖ్యమైన జల సంబంధ రంగంలో ఇరు పక్షాల మధ్య కార్యకలాపాల స్థాయిని మరింత పెంచేందుకు ఒక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, శాస్త్ర-సాంకేతికత రంగాలు ద్వైపాక్షిక సంబంధాల్లో ఇతర మూల స్తంభాలుగా నిలుస్తున్నాయి. భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) విషయంలో నాలుగో అతిపెద్ద పెట్టుబడిదారుగా నిలుస్తున్న నెదర్లాండ్స్, భారత్‌కు అత్యంత ముఖ్యమైన ఆర్థిక మరియు వాణిజ్య భాగస్వామిగా కూడా నిలుస్తోంది. ఇది ఖండాంతర యూరప్‌లో ప్రవాస భారతీయులకు అత్యధికంగా ఆశ్రయం కూడా కల్పిస్తోంది.

**న్యూఢిల్లీ**
**మార్చి 22, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.